అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



నందిపేట తహసీల్ వద్ద..



మాక్లూర్‌లో..



వేల్పూర్ తహసీల్దార్ సంతోష్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు



ఆలూర్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు

అర్హులైన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా పథకం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డొంకేశ్వర్, ఆలూర్, ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్, వేల్పూర్ తహసీల్ కార్యాలయాల ఎదుట వివిధ రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న రకాలకు మాత్రమే బోనస్ ప్రకటించడం మోసం చేయడమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు. ఈ మేరకు తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్

క్లుప్తంగా

ఆర్థిక సాయం



బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన గాండ్ల అశోక్ ప్రమాదవశత్తు కాకతీయ కాలువలో పడి మృతి చెందారు. దీంతో అశోక్ తోటి మిత్రులు(2006–07 బ్యాచ్) వారి ఆర్థిక పరిస్థితి గమనించి గురువారం రూ. 55 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

అంత్యక్రియలకు..

బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన చిన్న మల్లైన్న బుధవారం కాకతీయ కాలువలో గల్లంతై మృతి చెందడంతో ఆయన అంతిమ సంస్కారాల కోసం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన ఆరేపల్లి కృష్ణకు రూ.40 వేలు, జక్క గంగా నర్సుకు రూ.38 వేలు, ఎర్ల పెద్ద పోశెట్టికి రూ.16 వేలు, గాండ్ల చిన్నయ్యకు రూ.14 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో అందుకు సంబంధించిన చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నేతలు సంజీవ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, జావిద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమావేశం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం డి.విశ్వనాథ్ అధ్యక్షతన భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. నోడల్ అధికా రి వెంకట్ నర్సయ్య నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే–2024, అభ్యాసనాభివృద్ధి కార్యక్రమంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పీడీఎస్‌యూ 50 వసంతాల వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఆర్మూర్ డిగ్రీ కళాశాలలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి దేవారం, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న, కళాశాల ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. సభను విజయవంతం చేయాలన్నారు. నాయకులు నరేందర్, శ్యామ్, గంగాధర్, అనిల్‌కుమార్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి క్రీడా పోటీలు

వర్ని: పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వారోత్సవాల సందర్భంగా రేపటి నుంచి 25 వరకు వర్ని ఏరియా కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు మండల పీడీఎస్‌యూ అధ్యక్షుడు లకావత్ గోపాల్ వెల్లడించారు. గురువారం వర్ని మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. అర్ధ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఐదు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎడపల్లి(బోధన్): సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని జానకంపేట్ సొసైటీ పాలకవర్గ సభ్యులు కలిసి విన్నవించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆధ్వర్యంలో సుదర్శన్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఎరువుల గోదాం శిథిలావస్థకు చేరిందని, కొత్త ఎరువుల గోదాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే పలు సమస్యలు ప్రస్తావించగా.. ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీల అనుమతులకు కసరత్తు



బోధన్: రెవెన్యూ డివిజన్ పరిధిలో విస్తరించి ఉన్న మంజీర నదిలో ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహించే ఇసుక క్వారీల అనుమతులకు రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం బోధన్ మండలంలోని సిద్ధాపూర్, సాలూర మండలంలోని మందర్న, పోతంగల్ మండలంలోని సుంకిని శివారులోని మంజీర నదిని సందర్శించి పరిశీలించారు. మంజీర నదిలో ఇసుక నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఎంఆర్ఐలు, సర్వేయర్, ఉద్యోగులు పర్యటించారు. ఇసుక క్వారీల కోసం పరిశీలించిన అంశాన్ని ఆయా మండలాల రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



సాటాపూర్‌లో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్

రెంజల్(బోధన్): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు చొరవ చూపాలని ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ సూచించారు. గురువారం సాటాపూర్ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సంఘం సభ్యులకు స్వచ్ఛతాహీసేవపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వార్డుల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫియొద్దిన్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బాల్కొండ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముప్కాల్ ఎంపీవో మొయినొద్దీన్ సూచించారు. గురువారం మహిళ సమాఖ్య సభ్యులకు స్వచ్ఛతా హీ సేవపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఆరుబయట మల విసర్జన చేయరాదన్నారు. ఏపీఎం ప్రసాద్‌రావు, మహిళ సమాఖ్య సభ్యులు, సీఏలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే వేదిక లక్ష్యం



సమస్యను వివరిస్తున్న విద్యుత్ వినియోగదారుడు

రుద్రూర్: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) లక్ష్యమని జిల్లా సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ ఈ. నారాయణ అన్నారు. మండల కేంద్రంలో పరిష్కార వేదిక కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. వేదిక దృష్టికి నాలుగు సమస్యలు రాగా మూడింటిని వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల గురించి నేరుగా లేదా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అలాగే రైతులు మోటార్ల వద్ద కెపాసిటర్లు అమర్చుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే సంబంధిత అధికారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సీజీఆర్ఎఫ్ టెక్నికల్ మెంబర్ ఎస్. రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ ఎల్.కిషన్, ఇండిపెండెంట్ మెంబర్ ఎం.రాజాగౌడ్, డీఈ ముక్తార్, ఏడీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ



క్రీడా దుస్తులతో మామిడిపల్లి పాఠశాల విద్యార్థులు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అర్బన్ క్రీడా పోటీలను పురస్కరించుకుని దాతలు క్రీడా దుస్తులు అందజేశారు. గ్రామానికి చెందిన సుధా సీడ్స్ యజమాని లక్కారం పోశెట్టి, హెచ్ఎం దొంతుల రవీందర్, ఉపాధ్యాయుడు సట్ల రాజేశ్వర్ సంయుక్తంగా విద్యార్థులకు రూ.15 విలువ గల క్రీడా దుస్తులను వితరణ చేశారు. ఉపాధ్యాయులు ఎం.మోహన్, బి.విఠల్, శోభ, సీహెచ్ లింబాద్రి, భానుప్రకాష్, రేణుక, లావణ్య, గంగామోహన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం..

మాక్లూర్: ఈ నెల 20 నుండి జరిగే మండల స్థాయి క్రీడాపోటీలను దృష్టిలో పెట్టుకుని కల్లెడి గ్రామానికి చెందిన కొందరు గురువారం వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను అందజేశారు. బండారి మధు ఆయన కుమారుడు నిహన్స్ జ్ఞాపకార్థం 12 జతలు, కొమిరే శివయ్య ఆయన సోదరి కొమిరే లక్ష్మి జ్ఞాపకార్థం 11 జతలు, బామన్‌కార్ చిన్న మల్లయ్య ఆయన తండ్రి భూమన్న జ్ఞాపకార్థం 12 జతల దుస్తులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో గంగొల్ల ప్రళయ్‌తేజ్, పుంజు మనీష్‌గౌడ్, గంగోనే మల్లేష్, బండారి సుధాకర్ పాల్గొన్నారు.

అవగాహన కోసమే స్వచ్ఛ సర్వేక్షన్ పక్షోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం గంగాధర్

కమ్మర్‌పల్లి: పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం పక్షం రోజులపాటు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం బషీరాబాద్‌లో నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి సభ్యురాలు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా జమ చేసి పంచాయతీ ట్రాక్టర్లకు అప్పగించాలని అన్నారు. ఏపీవో విద్యానంద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకోవాలని, ఇంకా ఎవరికైనా అర్హత ఉండి మరుగుదొడ్లు లేని వారు ఉంటే తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జీపీ కార్యదర్శి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ జరిపించాలి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో బీజేపీ నాయకులు కుర్చీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, మందుల బాలు, ఉదయ్‌గౌడ్, దొండి ప్రకాష్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్మూర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో టీచర్స్ కాలనీ మహాశాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే సీపీఎం అఖిల భారత కార్యదర్శి సీతారామయ్య చౌదరికి ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. నాయకులు కుతాడి ఎల్లయ్య, సరస్వతి, రఫీ, రాజు, హసీనాబేగం, అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో బలవంతపు ధర్నాలు సిగ్గుచేటు



దేగాం గంగారెడ్డి

డొంకేశ్వర్(ఆర్మూర్): రుణమాఫీ పొందిన రైతులను కూడా బలవంతపెట్టి, ప్రలోభపెట్టి తహసీల్ కార్యాలయాల ముందు ధర్నా చేయించడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, డొంకేశ్వర్ మండల సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. ధర్నాలు, రాస్తారోకోలకు రాకుంటే జరిమానాలు విధిస్తామని వీడీసీలు, కుల సంఘాల పెద్దలు రైతులను భయపెట్టి తీసుకెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 90 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిందని, రూ.2లక్షల రుణం ఉండి రేషన్ కార్డులేని వారికి అధికారులు కుటుంబ నిర్ధారణ చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే వారికి కూడా మాఫీ జరుగుతుందన్నారు.

వేతనాలు చెల్లించాలని నిలదీత

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్‌ను వేతనాల కోసం పారిశుధ్య కార్మికులు నిలదీశారు. గురువారం ఉదయం కమ్మర్‌పల్లి జీపీకి వచ్చిన ఎంపీడీవో, పంచాయతీ ప్రత్యేకాధికారి రాజశ్రీనివాస్‌ను స్థానిక మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిలదీశారు. పంచాయతీ కార్యదర్శి మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వాపోయారు. తమకు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎంపీడీవో కార్మికులకు రెండు నెలల వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకున్నారు. నాయకులు కొంటికంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలలో రాణించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. బినోల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టి నూతన నియామకాలు చేపడుతుందని పేర్కొన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, పిల్లలను మందలిస్తే ఉపాధ్యాయులను నిలదీయొద్దని తల్లిదండ్రులకు సూచించారు. వరి పంటకు సోకిన రోగాలపై శాస్త్రవేత్తలతో పరీక్షలు జరిపేందుకు కృషి చేస్తున్నామని, రైతులు సహకరించాలని సూచించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, డీఈవో దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడుగు గంగాధర్, నగేష్‌రెడ్డి, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్షత్రియ పాఠశాలలో క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాలలో గురువారం అర్బన్ స్థాయి క్రీడా పోటీలకు మున్సిపల్ కమిషనర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాలు చేరుకోవడంలో క్రీడలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడల్లో రాణించడానికి కృషి చేయాలన్నారు. ఎంఈవో రాజ గంగారాం, క్షత్రియ విద్యా సంస్థల యాజమాన్యం అల్జాపూర్ శ్రీనివాస్, దేవేందర్, లక్ష్మీ నారాయణ, గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్లు లిక్కి శంకర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగమణి, పీడీలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై రాజకీయ నేతలతో సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో, డీఎల్‌పీవో



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్ బాబు

బోధన్‌రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీల ఓటర్ జాబితాపై ఎంపీడీవో బాల గంగాధర్, డీఎల్‌పీవో మధుకర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా, వార్డు వివరాలు, అభ్యంతరాలపై చర్చించారు. సమావేశంలో గంగాశంకర్, నాగేశ్వర్ రావు (కాంగ్రెస్), సంజీవ్, గణేష్(బీఆర్ఎస్), సాయి(బీజేపీ), గంగాధర్ (బీఎస్పీ) పాల్గొన్నారు.

కోటగిరి, రుద్రూర్‌లలో..

కోటగిరి (రుద్రూర్): కోటగిరి, రుద్రూర్ మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవోలు సురేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని, సహకారం అందజేయాలని కోరారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే తెలపాలని వేల్పూర్ ఎంపీడీవో బాలకిషన్ పేర్కొన్నారు. గురువారం ఆయన వేల్పూర్ మండల పరిషత్తు కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసాయిదా ఓటరు జాబితాలో తప్పులు ఉంటే స్థానిక బూత్ లెవల్ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

వరి పంటల పరిశీలన

నవీపేట: రాంపూర్ శివారులోని వరి పంటను ఏవో నవీన్‌కుమార్ గురువారం పరిశీలించారు. వరి పంటలకు బ్యాక్టీరియా, ఎండాకు తెగులు, సుడిదోమ, ఆకుముడత పురుగులు వంటి రోగాలు కనిపించడంతో రైతులకు పలు సూచనలు చేశారు. వాతావరణంలో కలిగే మార్పులతో పంటలకు పలు రోగాలు వస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఈవో వినోద్ పాల్గొన్నారు.


పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో తెగులు ఆశించిన వరి పంటలను ఏవో హరికృష్ణ గురువారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏఈవో వసుదాం, రైతులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, రాజారెడ్డి, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల రక్తదానం



బోధన్‌రూరల్: కల్దుర్కిలో బీజేపీ బోధన్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా గురువారం బీజేపీ నాయకులు, యువకులు రక్తదానం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షులు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – మన్యం ధీరుడు (తెలుగు) - 01.25, చిక్లెట్స్ (తెలుగు) - 4.10, ఫైలం పిల్లగా (తెలుగు) - 6.50, హైడ్ ఎన్ సైక్ (తెలుగు) - 9.40

స్కీన్-3 – మత్తు వదలరా-2(తెలుగు)-12.15, 3.15, 6.15, 9.15

స్కీన్-4 – సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25

స్క్రీన్-2 సరిపోదా శనివారం (తెలుగు) - 1.30, 7.25

స్క్రీన్-3 ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00

స్క్రీన్-2 ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ర (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10

స్క్రీన్-3 35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50

స్క్రీన్ -4 చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ర(హిందీ)-3.15, ప్రేమాభ షేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10

లలితామహల్ సరిపోదా శనివారం (తెలుగు)

దేవి మత్తు వదలరా-2 (తెలుగు)

నటరాజ్ యుద్ర (హిందీ)

విజయ్ ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

నందిపేట్(ఆర్మూర్): సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్, ప్రజాపంథా జిల్లా నాయకులు కె.గంగాధర్ అన్నారు. ఈ మేరకు నందిపేట మండల కేంద్రంలో గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు బైన చిన్న మల్లయ్య, దేవన్న పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

నందిపేట్(ఆర్మూర్): ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతిజీ ఫౌండేషన్ ధ్యాన మాస్టర్ మనోహర్ అన్నారు. నందిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ధ్యాన పద్ధతులు, ధ్యానం వల్ల కలిగే లాభాలను వివరించారు. రిటైర్డ్ జీహెచ్ఎం లక్ష్మణ్, హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

మాక్లూర్: పోషణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ- 3లో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. సూపర్‌వైజర్ మమత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రజిత, నసీమా, అంజలి, భారతిలు పాల్గొన్నారు.

కౌమారదశలో మార్పులపై అవగాహన

వేల్పూర్: పడగల్ హైస్కూలులో బాలికలకు కౌమారదశలో వచ్చే మార్పులపై వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కో–ఆర్డినేటర్ రాజు, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్ లావణ్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చేయూత

కమ్మర్‌పల్లి: మండల కేంద్ర గ్రామ పంచాయతీ కార్మికులకు ఆహార పొట్లాలను పంపిణీ చేసి ఓ వ్యక్తి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మూడు నెలలుగా వేతనాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పారిశుధ్య కార్మికులు 17 మందికి స్థానిక దాత చింత గణేష్ మోతీరాం గురువారం ఆహారంతో కూడిన ప్యాకెట్లను అందజేశారు. తమ ఆకలి తీర్చిన గణేష్ మోతీరాంకు పారిశుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం

ఆర్మూర్‌టౌన్: పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్ గాంధీభవన్‌లో జిల్లా ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. రీజినల్ అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి పూదారి గంగాధర్, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్, తదితరులున్నారు.

క్రొమటోగ్రఫీ టెక్నిక్స్‌పై వర్క్‌షాప్



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్రొమటోగ్రఫీ టెక్నిక్స్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయిలు మాట్లాడుతూ.. పరిశోధనా రంగంలో క్రొమటోగ్రఫీ ఉపయోగాలు, పద్ధతులను వివరించారు. ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.